ప్రజాశక్తి

శుక్రవారం 29 నవంబర్ 2024 5 విజయనగరం

కెజిబివిలో 12 మంది విద్యార్థినులను కరిచిన ఎలుకలు

ప్రజాశక్తి-గజపతినగరం

మండలంలోని మరుపల్లిలో గల కెజిబివి పాఠశాలలో బుధవారం రాత్రి 12 మంది విద్యార్థినులను ఎలుకలు కరచిన ఘటన చోటు చేసుకుంది. విద్యార్థినులు అక్కడ పనిచేస్తున్న ఎఎన్ఎంకు తెలియజేసినా పట్టించుకోలేదని తెలిసింది. ఎస్ఒ స్పందించి పక్కనే ఉన్న పిహెచ్‌సికి పంపించి వారందరికీ గురువారం ఉదయం టిటి ఇంజక్షన్లు చేయించారు. గతంలో కూడా విద్యార్థినులను వివిధ రకాల కీటకాలు కరిచిన సంఘటనలు ఉన్నాయి. మరోవైపు పాఠశాలలోని డార్మిటరీలలో లైట్లు లేకపోవడం, గదుల్లో చెత్తా చెదారం పేరుకుపోవడంతో ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిసింది.

పిహెచ్‌సిలో టిటి ఇంజక్షన్లు చేయించుకుంటున్న విద్యార్థినులు

ఇళ్ల దగ్గర కూర్చొని ఇ-క్రాప్ లెక్కలు

- పత్తికి బదులు వరి నమోదు
- వరి స్థానంలో మొక్కజొన్నగా రికార్డు
- ఎలిజిబిలిటీ సాకుతో కొనుగోలుకు నిరాకరిస్తున్న సిసిఐ
- వ్యవసాయ శాఖ నిర్వాకంతో నిండా మునిగిపోయిన రైతులు

ఇళ్ల వద్ద, రైతు సేవా కేంద్రాల్లో కూర్చొని ఇ-క్రాప్ నమోదు చేసేశారు. కొంతమంది వారి పరిధిలోని గ్రామాల నాయకుల ఇళ్ల వద్ద లేదా వారు సూచించిన రచ్చబండ వద్ద కూర్చొని ఇకెవైసి చేశారు. పాపం... ఆ అమాయక రైతులు అంతటితో తాము సాగుచేసిన పంటలకు ఇ-క్రాప్ అయిపోయినట్లేనని నమ్మేశారు. కాదు.. కాదు... వ్యవసాయ శాఖ సిబ్బందే అలా నమ్మించేశారు. తీరా పంట విక్రయానికి సిద్ధపడేసరికి అసలు రంగు బయట పడుతోంది. తీరా కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లేసరికి అసలు పంట సాగులో ఉన్నట్టుగా కనిపించకపోవడంతో దళారుల వలలో పడాల్సిన దుస్థితి దాపురిస్తోంది.

ఇ-క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయ సిబ్బంది (ఫైల్)

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, నువ్వులు పంటలకు బీమా సదుపాయం కల్పించిన సంగతి తెలిసిందే. ఇ-క్రాప్ నమోదు మొదలవ్వకముందే నువ్వు పంట పూర్తయిపోయింది. దీని సంగతి కాస్త పక్కనబెడితే మిగతా నాలుగు పంటలు కలుపుకుని 98శాతం ఇ-క్రాప్ నమోదు అయినట్టు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కానీ, క్షేత్ర స్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 1,99,043 మంది రైతులు వరి 2,40,641 ఎకరాలు, మొక్కజొన్న 17,697 ఎకరాలు, పత్తి 4,137 ఎకరాలు, వేరుశనగ 11,118 ఎకరాల్లో సాగు చేశారు. వీటిలో వరి 98శాతం, మొక్కజొన్న 96శాతం, పత్తి 98శాతం, వేరుశనగ 95శాతం చొప్పున ఇ-క్రాప్ నమోదు చేసినట్టు వ్యవసాయ శాఖ అధికారులు లెక్కలు చూపుతున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాకు ఒకే ఒక్క పత్తి కొనుగోలు కేంద్రం రామభద్రపురం మండలం ముద్దుర్లవలసలో ఏర్పాటు చేశారు. అది కూడా ప్రత్యేకంగా ఏర్పటు చేసింది కాదు. పత్తి జిన్నింగ్ మిల్లునే కొనుగోలు కేంద్రంగా నామకరణ చేశారు. రైతులు ఎంత దూరమైనా ప్రభుత్వ ధరకు విక్రయించాలంటే అక్కడికే తీసుకెళ్లాలి. రవాణా ఛార్జీలు, ఇతర సమస్యల కారణంగా సగానికి సగం మంది రైతులు తమ ఊళ్లకు వచ్చిన వ్యాపారుల ఉచ్చులో పడక తప్పడం లేదు. ఎంతోకొంత మిగలకపోతుందా అన్న ఆశతో కొనుగోలు కేంద్రానికి వెళ్లిన రైతులు మరింత నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి దాపురిస్తోంది. మిల్లులో తొలుత ఎలిజిబిటి చూస్తున్నారు. అంటే ఆయన పేరున ఉన్న భూమిలో ఈ ఏడాది పత్తి సాగయ్యిందా? లేదా? అని. పత్తికి బదులు వరి లేదా ఇతర పంటలు నమోదైనట్టు ఉంటే, సిసిఐ సిబ్బంది కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో ఇ-క్రాప్ నమోదు చేసిన వ్యవసాయ శాఖ అస్టింటెంట్లు (రైతు సేవా కేంద్రాలు)ను సంప్రదిస్తే మీరు వరి కదా వేశారు అంటూ బుకాయిస్తున్నారు. గట్టిగా నిలదీస్తే 'మీరు మాకు చెప్పాలి కదా? అంటూ రైతులపై ఎదురుడాడికి దిగుతున్నారు. దీంతో, చేసేదేం లేక ఆ కొనుగోలు కేంద్రానికి దగ్గర్లోనే ఉన్న ప్రైవేటు వ్యాపారులకు రూ.6,100 నుంచి రూ.6,200కు పత్తిని ఇచ్చేయాల్సిన దుస్థితి దాపురిస్తోంది. దీనికితోడు అంతదూరం తీసుకెళ్లిన వాహనానికి అద్దె అదనపు నష్టంగా భరించాల్సివస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి క్వింటా పత్తి రూ.7,521గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈలెక్కన ప్రతి రైతు దాదాపు క్వింటాపై రూ.1200 నుంచి రూ.1300 వరకు నష్టపోతున్నారు.

విజయనగరం జిల్లాలో 4,685 మంది రైతులు 4,137 ఎకరాల్లో పత్తి వేశారు. ఎకరాకు తక్కువలో తక్కువ 5 నుంచి 6 క్వింటాలు వరకు దిగుబడి వస్తుంది. ఈలెక్కన 20,685 నుంచి 25వేల క్వింటాళ్ల వరకు ఉత్పత్తి వచ్చే అవకాశం ఉంది. దీన్నిబట్టి ఇ-క్రాప్ తప్పుడు నమోదు కారణంగా సిసిఐ కేంద్రంలో విక్రయాలకు అర్హత కోల్పోయిన రైతులెందరో? దళారుల వల నుంచి తప్పించుకోలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో వేరేగా చెప్పనక్కర్లేదు. ఇలాంటి తప్పుడు నమోదు వల్ల పంట నష్టం జరిగినా బీమా కూడా వర్తించే పరిస్థితి ఉండదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయశాఖ నిర్లక్ష్యం

వాస్తవానికి రైతుసేవా కేంద్రాల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి అక్కడ వాస్తవంగా ఉన్న పంటను నమోదు చేయాలి. దీనికి ఆ పంట, సంబంధిత రైతు ఫోటోలను వివరాలకు ట్యాగ్ చేయాలి. కానీ, సరిగా జరగలేదు. ఇళ్ళ, ఆఫీసుల్లో కూర్చొని పాత డేటా ఆధారంగా కొత్తగా నమోదు చేసేశారు. కొందరు గ్రామాల్లోని నాయకులను సంప్రదించి పోర్టర్‌లో రికార్డు చేశారు. ఇ-క్రాప్ నమోదు, ఇకెవైసిలకు ప్రభుత్వం నాలుగు దఫాలుగా గడువు ఇచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు ఇలా మారుతున్న గడువు తేదీలను క్షేత్ర స్థాయి సిబ్బందికి పంపడం తప్ప, వారంతా క్షేత్ర స్థాయికి వెళ్లి నమోదు చేస్తున్నారా? లేదా? అన్నది మచ్చుకు కూడా పరిశీలించినట్టుగా కనిపించలేదు. మొదట మందకొడిగా సాగిన ఇ-క్రాప్, ఇకెవైసి చివరిలో ఒకేసారి ఇకెవైసి శాతం అమాంతంగా పెరిగిపోయినట్టు లెక్కలు చూపడంపై కూడా జిల్లా అధికారి అనుమానించలేదు. అటు క్షేత్ర స్థాయి సిబ్బంది తమకు పని భారం ఎక్కువై పోయిందంటూ తప్పించుకుంటున్నారు. ఒక్కో రైతు సేవా కేంద్రం పరిధిలోనూ నాలుగైదు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, కాబట్టి పొలాలకు వెళ్లడం సాధ్యం కాలేదని తెలిపోతున్నారు. దీన్నిబట్టి వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్ర స్థాయి సిబ్బంది ఉదాసీనత ఇందుకు కారణమని చెప్పుకోవచ్చు.

ప్రధానోపాధ్యాయుడి మృతికి

ప్రభుత్వమే కారణం

మృతిచెందిన హెచ్‌ఎం శ్రీనివాసరావు

- ఎస్ఎల్‌డిపి శిక్షణలో గుండెపోటుతో హెచ్‌ఎం మృతి
- శిక్షణను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్
- మృతునికి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి
- డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నిరసన

డిఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-గజపతినగరం, భామిని

గజపతినగరం మండలం మరుపల్లి వద్ద బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల (ఎస్ఎల్‌డిపి) స్కూలు లీడర్‌షిప్ రెసిడెన్షియల్ శిక్షణలో మన్యం జిల్లా భామిని మండలం నులకజోడు ఎంపియుపి స్కూలు హెచ్ఎ శ్రీనివాసరావు (52) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. పాలకొండ పంచాయతీ సీతంపేట రోడ్డులో నివాసముంటున్న ఆయన ఆరు రోజులు పాటు ఇక్కడ జరుగుతున్న శిక్షణకు హాజరయ్యారు. ఉపాధ్యాయులంతా సౌకర్యాలు లేకపోయినా విద్యాశాఖ ఆదేశాల మేరకు అక్కడే రాత్రిపూట ఉంటున్నారు. ఈనేపథ్యంలో ఆయన గుండెపోటుకు గురై మృతి చెందారు. యుటిఎఫ్ నాయకులు పి.రమేష్‌చంద్ర పట్నాయిక్, చింతా భాస్కరరావు అక్కడికి చేరుకొని విచారం వ్యక్తం చేశారు. సౌకర్యాలు లేకుండా ఇలాంటి శిక్షణ ఇవ్వడం సరికాదని, వెంటనే శిక్షణను రద్దు చేయాలని ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపారు.

డిఇఒ కార్యాలయం వద్ద నిరసన

విజయనగరంటౌన్ : మరుపల్లిలోని ఎస్ఎల్‌డిపి ట్రైనింగ్ సెంటర్లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మృతికి రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వడమే కారణమని, మరణించిన ఉపాధ్యాయుడు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. గురువారం డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులకు బోధనతో సంబంధం లేకుండా శిక్షణల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయడం వల్ల హెచ్‌ఎం శ్రీనివాసరావు మరణించారని అన్నారు. గతంలో కూడా ఒక ఉపాధ్యాయుడు వేరే జిల్లాలో మృతి చెందారని తెలిపారు. గత ప్రభుత్వం విధానగానే ఈ ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమన్నారు. రెసిడెన్షియల్ మోడ్‌లో కాకుండా నాన్ రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వాలని, బోధనకు ఆటంకం లేకుండా శిక్షణలన్నీ వేసవి సెలవుల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరివిడి : ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు మృతికి నిరసనగా గరివిడి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. రాము, జిల్లా నాయకులు ఎ.సత్య శ్రీనివాసు, జి.పద్మావతి, మండల బాధ్యులు రవి కుమార్, గోపాలకృష్ణ, సూరి శ్రీను, ఎం. సూర్యనారాయణ, ఐక్య సత్యనారాయణ, బి.బంగార్రాజు, డి.సతీష్, కనకేశ్వర రావు, వరప్రసాద్, కోట్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

వంగర : శిక్షణలో హఠాత్తుగా మరణించిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు మృతిపై మధ్యాహ్న భోజన విరామ సమయంలో యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. యుటిఎఫ్ మండల ప్రధానకార్యదర్శి పెంకి గౌరీశంకరరావు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, కార్యదర్శి పి.చంద్రమౌళి, నాయకులు వి.సతీష్, బి.చంద్రమౌళి, పి.మురళి, ఎస్.రాంబాబు, వి.శ్రీనివాసరావు, జెబిఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

బొబ్బిలి : ఉపాధ్యాయుడు మృతిపై స్థానిక డిప్యూటీ డిప్యూటీ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన గురువారం సాయంత్రం ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేశవరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రమేష్, నాయకులు ఆనెం శ్రీనివాసరావు, సుధాకరరావు, కృష్ణదాస్ పాల్గొన్నారు.

మరుపల్లిలోని శిక్షణ కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు

ఘనంగా పోలీసుల స్పోర్ట్స్ మీట్

ప్రారంభించిన డిఐజి గోపినాథ్ జట్టి, ఎస్‌పి వకుల్ జిందాల్

పరుగు పోటీలను ప్రారంభిస్తున్న డిఐజి గోపినాథ్ జట్టి, ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-విజయనగరంకోట

పోలీసుల 31వ వార్షిక క్రీడా పోటీలను గురువారం స్థానిక జిల్లా పోలీసు క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి, ఎస్‌పి వకుల్ జిందాల్ క్రీడాజ్యోతిని వెలిగించి శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు క్రీడాకారుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం వారినుద్దేశించి డిఐజి మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యరీత్యా, వృత్తిరీత్యా శారీరక ధృడత్వం కలిగి ఉండాలని, అందుకోసం క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు మెంటల్ ఫిట్నెస్ కూడా అవసరమన్నారు. ఈ క్రీడల్లో గెలుపోవటములు ముఖ్యం కాదని, పాల్గొనడమే ముఖ్యమని అన్నారు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ స్ఫూర్తిగా నిలవాలన్నారు.

ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ మూడేళ్ల తరువాత స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. అందరూ ఒకచోట కలిసినప్పుడు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను పంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. టీం ని ఎలా నడిపించుకోవాలి, గెలిపించుకోవాలి అనే వాటిపై చర్చించుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం 400 మీటర్ల పరువు పందేలను డిఐజి ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ తృతీయ విజేతలకు మెడల్స్ సర్టిఫికెట్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పి సౌమ్యలత, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు, పలువురు డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణ

కబ్జాలో ఇఐడి ప్యారీ యాజమాన్యం పాత్ర!

చెరువుల ఆక్రమణలపై విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి-రేగిడి

మండలంలోని సంకిలి, చిన్నయ్యపేట గ్రామాల పరిధిలో ఉన్న నాయునిచెరువు, అవుట్ చెరువులను స్థానిక ఇఐడి ప్యారీ చక్కెర పరిశ్రమ యాజమాన్యం ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులందాయి. చెరువుల ఆక్రమణలతోపాటు అందులో రసాయన వ్యర్థాలు విడిచిపెట్టడంతో రోగాల బారిన పడుతున్నామని సంకిలి సర్పంచ్ బుడుమూరు పట్టాభి, మజ్జిరాముడు పేట సర్పంచ్ కరణం నిర్మలా శ్రీనివాసరావు రెవెన్యూ అధికారులకు ఈ నెల 25న ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు గురువారం సంకిలినాయుని చెరువు, చిన్నయ్యపేట అవుట్ చెరువులను ఆర్ఐ రేవతి, మండల సర్వేయర్ జి.అప్పలనాయుడు, విఆర్ఒ దుర్గారావు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. సర్వే నెంబర్ 272లో 8.90 ఎకరాల్లో నాయునిచెరువు, సర్వే నంబరు 378లో 4.16 ఎకరాల్లో అవుట్ చెరువు ఉన్నట్లు విచారణ అధికారులు తెలిపారు. వాస్తవంగా ఈ పంచాయతీలో ఐదు పెద్ద చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల్లో పరిశ్రమ అనుబంధ సంస్థ అయిన విత్తనాల ప్లాంట్ నుంచి వచ్చే వ్యర్థ రసాయనాల కారణంగా పంటలు నాశనం అవుతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నా, యాజమాన్యం పట్టించుకోలేదు. ఉపాధి హామీలో పనులు చేపట్టినా ఆ చెరువులు వినియోగంలో లేకపోవడం, పంటలు పండించడానికి ఇబ్బందులు కలగడం, వ్యర్థ రసాయనాలతో భూసారం తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని చక్కెర పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోలేదని విచారణ అధికారులకు ఫిర్యాదుదారులు, గ్రామస్తులు వివరించారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని ఇన్‌ఛార్జి తహశీల్దార్ చిన్నారావు తెలిపారు.

రచ్చకెక్కిన 'కూటమి' పోరు

గుషినిలో టిడిపి, జనసేన కార్యకర్తల ఘర్షణ

ప్రజాశక్తి-నెల్లిమర్ల

ఘర్షణ పడుతున్న కూటమి నాయకులు

టిడిపి, జనసేన కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఇన్నాళ్లు గుంభనంగా ఉన్న టిడిపి, జనసేన గ్రూపుల పోరు రచ్చకెక్కింది. గుషిణి గ్రామంలో ఆ రెండు పార్టీల కార్యకర్తలు బహిరంగంగా ఘర్షణకు దిగారు. ఇంతకీ ఏం జరిగిందంటే..?

మండలంలోని గుషిణి పంచాయతీకి పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. ఈ పనులను జనసేన నాయకులకు కేటాయించి, తమను పక్కన పెట్టినట్లు టిడిపి కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు పనులు చేయవద్దని టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వివాదాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం గుషిణి దళిత కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభించారు. దీంతో టిడిపి కార్యకర్తలు అక్కడికి చేరుకుని, తమకు భాగస్వామ్యం ఇవ్వకుండా ఎలా పనులు చేస్తారని అడ్డుతగిలారు. దీంతో టిడిపి, జనసేన కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. చివరికి పనులు నిలిపేశారు.

కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న మెప్మా పీడీ చిట్టిరాజు

మెప్మా పీడీగా చిట్టిరాజు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

మెప్మా పీడీగా జి.వి.చిట్టిరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చిట్టి రాజు శ్రీకాకుళం జిల్లా పలాస లో డిఎల్‌డిఒగా పని చేస్తూ బదిలీ పై జిల్లాకు వచ్చారు.

టిడిపి బలోపేతానికి కృషి : అశోక్

ప్రజాశక్తి-విజయనగరం కోట

ప్రజల కోసం పనిచేసే టిడిపిని మరింత బలోపేతం చేయాలని పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. గురువారం అశోక్ బంగ్లా టిడిపి కార్యాలయంలో విజయనగరం నియోజకవర్గం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. నియోజకవర్గంలో సమస్యలు చర్చించి తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని రాష్ట్ర కేంద్రానికి పంపించడం పార్టీ నిబద్ధతలకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాజేష్‌బాబు, నగర అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు వేచలపు శ్రీనివాసరావు , మహిళా పార్లమెంట్ నాయకులు అనురాధ భేగం, కర్రోతు నర్సింగరావు, కంది మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేపటికల్లా సర్వే వినతులు పరిష్కరించాలి

తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

భూముల సర్వేకు సంబంధించి వచ్చిన వినతులను గురువారం నాటికి పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. సర్వే విభాగానికి సంబంధించిన వినతుల్లో 1216 వరకు ఇప్పటికీ పెండింగ్ వున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సమస్యలపై వచ్చిన మరో 424 వినతులను తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. కలెక్టర్ బుధవారం జిల్లాలోని రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రెవిన్యూ, సర్వే సంబంధ ప్రజావినతుల పరిష్కారంపై సమీక్షించారు. ఇళ్ల పట్టాలకు సంబంధించి వచ్చిన వినతులపై అర్జీదారుల అర్హతలను పరిశీలించి వారు పట్టాలు మంజూరుకు అర్హులా కాదా అనే విషయం నిర్ధారించాలని, ప్రభుత్వ నిర్ణయం వచ్చిన తర్వాత అర్హులకు పట్టాలు మంజూరు చేస్తామనే సమాధానం ఇవ్వాలన్నారు.

ఈనెల 29న వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేస్తున్న దృష్ట్యా పంటలు దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేయాలని చెప్పారు. కోర్టుల నుంచి వచ్చే నోటీసులపై సంబంధిత తహశీల్దార్‌లు కౌంటర్‌లు ఫైల్ చేయడంలో అశ్రద్ధ చేయవద్దని చెప్పారు.వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, సర్వే విభాగం ఎడి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసుల పర్యవేక్షణకు లీగల్ సెల్

విజయనగరం లీగల్ : హై కోర్టు, జిల్లా కోర్టుల్లో ఫైల్ అయిన కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి, కంటెంప్ట్‌లు పడకుండా అవసరమైన కౌంటర్లను వేయడానికి జిల్లా స్థాయి లీగల్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర బిఆర్ అంబేద్కర్ తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ పి.మురళీ కృష్ణను నోడల్ అధికారిగా నియమిస్తూ సహాయకులుగా డిప్యూటీ తహశీల్దార్లను ఎం.ఉమా, సిహెచ్ రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ ఎ.శివసాయి కిరణ్‌ను, లైజన్ అధికారిగా టి.రామకృష్ణ, సూపరింటెండెంట్‌లను నియమించారు. జిల్లా కలెక్టర్ గురువారం తన ఛాంబర్ లో లీగల్ సెల్ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలను చేసారు. కోర్టు వెబ్‌సైట్‌లో ప్రతి రోజూ తనిఖీ చేసి జిల్లాకు సంబంధించి రెవిన్యూ, ఇతర శాఖలకు చెందిన కేసులేమైనా నమోదయ్యాయా, కోర్ట్ ఆర్డర్స్ పడ్డయా అనే విషయాలను తనిఖీ చేసి ప్రింట్ తీసి సంబంధిత శాఖలకు వెంటనే పంపాలని నోడల్ అధికారికి సూచించారు. కోర్ట్ ఆర్డర్స్ పడితే సంబంధిత అధికారులతో వెంటనే కౌంటర్ ఫైల్ చేసేలా చూడాలని, కంటెంప్ట్ కు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా మొత్తం కేసుల వివరాలను తనకు సమర్పించాలని, సోమవారం పిజిఆర్ఎస్ లో హెచ్ఒడితో కేసుల పై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్ఒ శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్ మురళీకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

రుణ వసూళ్లను పెంచి ఎన్‌పిఎలు తగ్గించాలి

జెసి సేతుమాధవన్

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఖాతాదారులకు గతంలో మంజూరు చేసిన వివిధ రకాల రుణాల రికవరీలను చేపట్టి నిరర్ధక ఆస్తులను తగ్గించాలని బ్యాంకు పర్సన్ ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్లు, సూపర్‌వైజర్లు రుణవసూళ్లకు సంబంధించి తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని స్పష్టంచేశారు. డిసిసిబి జనరల్ బాడీ సమావేశం బ్యాంకు పర్సన్ ఇన్ ఛార్జి, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ అధ్యక్షతన గురువారం వర్చ్యువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డు సమావేశం కూడా నిర్వహించారు. బ్యాంకులో వివిధ దశల్లో ఎలాంటి అవకతవకలకు తావులేని విధంగా నియంత్రణ వుండాలని జెసి స్పష్టంచేశారు. బ్యాంకు ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఒక స్టాట్యుటరీ ఆడిటర్‌ను నియమించేందుకు అనుమతి కోసం రిజర్వుబ్యాంకును కోరేందుకు సమావేశంలో నిర్ణయించారు. జిల్లాలో ప్రస్తుతం 60 సంఘాల కంప్యూటరీకరణ కోసం ఆన్‌లైన్ ప్రక్రియ జరుగుతోందని సిఇఒ సిహెచ్.ఉమామహేశ్వరరావు తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి పి.రమేష్, నబార్డు డిడిఎం టి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మిల్లుల్లో తనిఖీలు

మిల్లు వద్ద అధికారులతో మాట్లాడుతున్న జెసి మాధవన్

ప్రజాశక్తి-గంట్యాడ

మండలంలోని రావివలస, సిరిపురం ధాన్యం మిల్లులను గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ తనిఖీ చేశారు. మిల్లుల్లో రికార్డులను పరిశీలించారు. ట్రక్‌షీట్లపై ఆరా తీశారు. కస్టోడియన్, వాహన పర్యవేక్షణ అధికారులతో మాట్లాడారు. సకాలంలో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లై డిఎం మీనాకుమారి, తహశీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, సిఎస్ డిటిలు, ఇతర సిబ్బంది ఉన్నారు.

తూకంలో తేడాలు ఉండొద్దు

బొబ్బిలిరూరల్ : రైతులు తెచ్చే ధాన్యం కొలతల్లో ఏవిధమైన తేడాలూ లేకుండా చూడాలని రైస్‌మిల్లర్లను ఆర్‌డిఒ రామ్మోహన్‌రావు ఆదేశించారు. గురువారం మండలంలోని దిబ్బగుడ్డివలస, కింతలివానిపేటలోని రైస్‌మిల్లులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం, తేమ శాతం ఆర్‌బికె వద్ద ఎలా ఉంటే అలానే ఉండాలని, మిల్లర్లు వాటిపై అభ్యంతరాలు వ్యక్తం చేయకూడదని తెలిపారు. రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మిల్లర్లు చెల్లించాల్సిన బ్యాంకు గ్యారంటీ మొత్తంపై ఆరా తీశారు. ఆయన వెంట సిఎస్ డిటి సాయికృష్ణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం కోట

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదితి

మండలంలోని రాకోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2300/- మద్దతు ధర ఉందన్నారు. ఉచిత గోనె సంచులు, లేబర్ ఛార్జీలు, రవాణా ఛార్జీల భారం ప్రభుత్వం భరిస్తుందన్నారు. రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లుకు అమ్ముకునే వెసులుబాటు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. 48 గంటల్లోనే ధాన్యం సొమ్ము రైతు ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు. రైతులు ధలారుల చేతిలో మోసపోకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, రాకోడు, జొన్నవలస ఎంపిటిసిలు వేచలపు శ్రీనివాసరావు, రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా నైమిష

నైమిష

ప్రజాశక్తి-చీపురుపల్లి

చీపురుపల్లికి చెందిన కెంబూరు నైమిష.. జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ నెల 27న రాష్ట్ర హైకోర్టు విడుదల చేసిన ఫలితాల్లో నైమిష ఎంపికైనట్లు ప్రకటించారు. నైమిష ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తరుణ్‌కు డాక్టరేట్

తరుణ్‌కుమార్

బొబ్బిలి : పంజాబ్‌లోని జలంధర్ నిట్ కళాశాలలో పిహెచ్‌డి పూర్తి చేసిన కె.తరుణ్ కుమార్ డాక్టరేట్ పొందారు. పట్టణంలోని అగురువీధికి చెందిన తరుణ్.. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో ఇంజినీరింగ్, బివిసి వాడలోని కళాశాలలో ఎంటెక్ పూర్తి చేశారు. ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. జలంధర్ నిట్ కళాశాలలో ఫ్యాబ్రికేషన్ ఆఫ్ గ్రాఫిన్ నానోషీట్స్‌పై రీసెర్చ్ చేసి, డాక్టరేట్ పట్టా పొందారు. రాంచీలో ఐఐటి నేషనల్ డిజైన్ అండ్ రీసెర్చ్ ఫోరంలో మెకానికల్ ఇంజినీరింగ్ డిజైన్స్‌లో తరుణ్ గోల్డ్‌మెడల్ సాధించి ప్రధాని నరేంద్ర మోడీ నుంచి అవార్డు స్వీకరించారు. తరుణ్ తండ్రి గౌరీశంకర్ లైబ్రేరియన్. తల్లి లక్ష్మి గృహిణి. చిన్న వయస్సులో తరుణ్ డాక్టరేట్ పొందడంతో తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు ఆనందం వ్యక్తం చేసి అభినందిస్తున్నారు.

సచివాలయం ప్రారంభం


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బాడంగి : మండలంలోని తెంటువలసలో సచివాలయ నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో తెంటువలస సర్పంచ్ తెంటు చిరంజీవి, వైస్ ఎంపిపి సింగిరెడ్డి భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి, పెద్దపల్లి సర్పంచ్ ఆవు సత్యనారాయణ, లచ్చుపతుల సత్యం పాల్గొన్నారు.

రామభద్రపురం : మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, మండల అధ్యక్షులు కరణం విజయ భాస్కర్, ఎంపిటిసి వసంతల తిరుపతి, సర్పంచులు బెవర సీతారాం, బి.శంకరరావు, కర్రోతు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బొండపల్లి : మండలంలోని గరుడబిల్లిలో సర్పంచ్ బొద్దల కృష్ణవేణి, బొండపల్లిలో రైతు బుద్ధరాజు సత్యనారాయణ రాజు గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బొద్దల చిన్నం నాయుడు, ఎంపిటిసిలు బండారు శ్రీనివాసరావు, గొండెల ఈశ్వరరావు, ఉప సర్పంచ్ కోల వెంకటరమణ, పిహెచ్‌సి మాజీ చైర్మన్ మాసారపు పోలినాయుడు, మాజీ సర్పంచ్ తాడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బాడంగి : మండలంలో పెదపల్లి, తెంటువలస, లక్ష్మీపురం గ్రామాల్లో చేపడుతున్న పల్లెపండగ పనులను గురువారం ఎంపిడిఒ ఎస్.రామకృష్ణ పరిశీలించారు. గోకులాల నిర్మాణాలను పరిశీలించి, సూచనలు చేశారు. మండలానికి 75 గోకులాలు మంజూరయ్యాయని, వాటిలో 50 నిర్మాణాలు ప్రారంభించారని ఎంపిడిఒ తెలిపారు. మిగతావి కూడా ఒకట్రెండు రోజుల్లో పనులు ప్రారంభించాలని, లేకుంటే రద్దు చేస్తామని చెప్పారు.

రాజాం : మండలంలో అంతకాపల్లి గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు, డ్రెయిన్ పనులను గురువారం ఎంపిడిఒ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి నాణ్యత, పొడవు, వెడల్పు, అంచనా ఖర్చు వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం మురుగు కాలువల తీరును పరిశీలించి, దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లాలని సిబ్బందికి సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

గజపతినగరం : మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని సిఐ జివివి రమణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు వల్ల నష్టాలను, అనర్థాలను ఆయన వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీష్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

వంగర : భూ సమస్యలు పరిష్కరించాలని ఆర్‌డిఒ సత్యవాణి.. రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి.ధర్మరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

విజయనగరం టౌన్ : నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ పల్లి నల్లనయ్య పర్యటించారు. ముందుగా జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్దనున్న ఫౌంటెన్ పరిసరాలను పరిశీలించారు. తర్వాత వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకొని అక్కడ ట్యాంకర్ల ద్వారా వచ్చిన క్లోరిన్ డబ్బాలలో నింపడాన్ని గమనించారు. అయితే నాణ్యతతో కూడిన క్లోరిన్ దిగిమతి అవుతుందా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింహాచలం మేడ సమీపంలో పాన్ షాప్ వద్దనున్న గుట్కా, మసాలా వంటి నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. సామూహిక మరుగుదొడ్ల వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడ ఉన్న ప్రజలకు సూచించారు.

అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వెయ్యి మందికి అన్నదానం

డెంకాడ : మండలంలోని ఎపిఎస్‌పి ఐదో బెటాలియన్ ఎదురుగా ఉన్న సత్యనారాయణపురంలో సాయిబాబా ఆలయం వద్ద వెయ్యి మందికి గురువారం అన్నదానం నిర్వహించారు. యారపాటి రమణమూర్తి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం చేపట్టారు. తొలుత ఆలయంలో పూజలు చేశారు. ప్రతి గురువారం ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-విజయనగరంకోట/టౌన్

మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ సమీపంలోని పూలే జంక్షన్ వద్ద గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో, పూలే విగ్రహానికి, చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి కూడా నివాళులర్పించారు. డిబిసిడబ్ల్యుఒ పెంటోజీరావు, బిసి సంఘ జిల్లా నాయకులు ముద్దాడ మధు మాట్లాడుతూ, జ్యోతిభా పూలే జాతికి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎస్.శ్రీనివాసమూర్తి, డిపిఆర్‌ఓ డి.రమేష్, కలెక్టరేట్ ఎఒ దేవ్ ప్రసాద్, ఎబిసిడబ్ల్యుఒలు యశోధనరావు, రాజులమ్మ, శ్యామల, బిసి వసతిగృహ సంక్షేమాధికారులు, వివిధ బిసి సంఘాల నాయకులు పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెనకబడిన సామాజిక వర్గాలు కూడా గొప్ప చదువులు చదువుకొని రావాలని పోరాడిన మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కెవి సూర్యనారాయణ(పులి రాజు), రాంభద్రపురం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, పీరుబండి జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ అంబేద్కర్

జనసేన నాయకులు గురాన అయ్యలు తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలాజీ నగర్ లోని జనసేన కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే వారి చిత్రపటానికి అవనాపు విక్రమ్ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, పివిపి కార్యదర్శి సిహెచ్ బంగార్రాజు, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టివి దుర్గారావు, జిల్లా శాతవాహన సంఘం అధ్యక్షులు కె.విశ్వనాథం పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణంలోని బుడా కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, వైసిపి పట్టణ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వేపాడ : మండలంలోని వల్లంపూడి, సింగరాయి గ్రామాల్లో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి దళిత మహాసభ మండల అధ్యక్షులు కొమనాపల్లి రాము, సామాజిక కార్యకర్త ఆర్.అప్పారావు, సిరికి రమణ, సన్యాసిరావు, జి.శ్రీను, శానాపతి గణేష్, రాంబాబు, అవతారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చీపురుపల్లి : చీపురుపల్లిలో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలే, అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి నాయకులు మిరియాల కృష్ణారావు, అడ్డూరి కృష్ణ, పొదిలాపు వెంకటరావు, మామిడి శ్రీనివాసరావు, రేగాన చిట్టిబాబు, కాపరోతు మురళి, సబ్బి సత్యనారాయణ పాల్గొన్నారు.

రామభద్రపురం : మండలంలోని నాయుడువలస పాఠశాలలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు జెసి రాజు పూలమాల వేసి నివాళులర్పించారు.

అంచనా బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి-బొండపల్లి

బొండపల్లి మండల పరిషత్తు అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి చల్లా చలంనాయుడు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్తుకు సంబంధించి 2024-25 సంవత్సరానికి సవరించిన అంచనా బడ్జెట్ రూ.93.13 కోట్లకు గాను, 2025-26 సంవత్సరానికి అంచనా బడ్జెట్ రూ.97.19 కోట్లను వివిధ పద్దుల కింద ఎఒ తులసీనాథ్ చదివి వినిపించారు. సమావేశంలో జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశరావు, ఎంపిడిఒ జి.గిరిబాల, ఐఒపిఆర్‌డి రఘుపతిరావు, వైస్ ఎంపిపి గొండెల ఈశ్వర రావు, ఎంపిటిసిలు రాపాక వెంకటలక్ష్మి, పాలవలస కొమ్ము నాగమణి, సుంకరి కృష్ణవేణి, తాళ్ళపూడి అప్పలనాయుడు, బండారు శ్రీనివాసరావు, గొండెల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సత్తాచాటిన అభిషేక్

ప్రజాశక్తి-కొత్తవలస

ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రాజపాత్రుని పాలెంకి చెందిన మూనూరు అభిషేక్ అదరగొట్టాడు. రాష్ట్ర స్థాయిలో అండర్-17లో బంగారు పతకం సాధించాడు. వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతాడని కోచ్ కె.సూర్యనూకరాజు తెలిపారు.

ఉపాధి హామీ చట్టం సక్రమ అమలుకు
నేటి నుంచి పోరాటం
పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు

జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని లోకల్ గవర్నమెంట్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు మామిడి అప్పునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 29 నుంచి ప్రత్యక్ష పోరాటంతో పాటు న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో ఆమోదించిన పనులు ప్రాధాన్యత వరసలోనే కలెక్టర్ మంజూరు చేయాలని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 29న కలెక్టర్‌కు వినతులు, 30న సెంట్రల్ విజిలెన్సుకు ఫిర్యాదు, డిసెంబర్ 1న హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం పోరాటం, డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఇంటిముందు నిరసన తెలపనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంపిటిసి సభ్యులు కెల్ల త్రినాధరావు, భోగాపురం ఆదినారాయణ, సర్పంచ్ కరిమజ్జి రాములప్పడు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం : డిఐజి

ప్రజాశక్తి-మెరకముడిదాం, చీపురుపల్లి

రికార్డులు తనిఖీ చేస్తున్న డిఐజి గోపినాథ్

గంజాయి రవాణపై ఉక్కుపాదం మోపుతున్నట్లు విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మెరకముడిదాం మండలంలోని బుదరాయవలస పోలీసుస్టేషన్‌ను, చీపురుపల్లి డిఎస్‌పి కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించి, రికార్డులు, సిడి ఫైళ్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఇప్పటివరకు గంజాయి రవాణాపై 289 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు డైనమిక్ చెక్ పోస్టులను నిర్వహిస్తున్నట్లు, 29 ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ పెను సవాలుగా మారిందని, ఈ విషయమై బ్యాంకర్లతో కూడా ప్రజల్లో అవగాహన కార్యక్రమాల్ని చేపడుతున్నామని చెప్పారు. అనంతరం మహిళా పోలీసులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వకుల్ జిందాల్, చీపురుపల్లి డిఎస్‌పి ఎస్.రాఘవులు, సిఐ జి.శంకరరావు, బుదరాయవలస, గరివిడి ఎస్‌ఐలు జె.లోకేష్‌కుమార్, బి.లోకేశ్వరరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులకు
ఉద్యోగాలు ఇవ్వకపోతే సమ్మె
మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-నెల్లిమర్ల

కమిషనర్‌కి సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వకుంటే సమ్మెకు దిగుతామని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎ.జగన్మోహన్‌రావు హెచ్చరించారు. ఈ మేరకు కమిషనర్ అప్పలనాయుడుకు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. తుపాకుల రమణమ్మ మరణించి రెండేళ్లు, బొమ్మాలి వెంకట్ మరణించి రెండు నెలలు గడిచాయని, నేటికీ వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కౌన్సిల్లో చర్చించి నిర్ణయం చేయకుంటే, డిసెంబర్ పదో తేది తర్వాత ఏ రోజైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నగర పంచాయతీ కార్యదర్శి బాబూరావు, నాయకులు పైడిరాజు, రాము, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీతాఫలాల అమ్మకాలపై దాడులు

విజయనగరం టౌన్ : నగరంలో ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే విధంగా పురుగులతో కూడిన సీతాఫలాల విక్రయాల పై తనిఖీలు చేపట్టి వాటిని సీజ్ చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఈమధ్య మార్కెట్లో సీతాఫలాలు విరివిగా వస్తున్నాయని, అయితే వాటిలో పురుగులు ఉన్నట్లుగా గుర్తించినట్లు తెలిపారు. పలువురు ఫిర్యాదు చేసిన అనంతరం ప్రజారోగ్య సిబ్బందితో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. సదరు సీతాఫలాలలో పురుగులు ఉన్నట్లు గుర్తించి, వాటిని సీజ్ చేసామన్నారు. అటువంటి సీతాఫలాలను మార్కెట్లో తెచ్చి విక్రయించరాదని వ్యాపారులకు సూచించారు. పురుగులతో కూడిన సీతాఫలాలు ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తాయని స్పష్టం చేసారు.

యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

భోగాపురం : యుటిఎఫ్ భోగాపురం మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా పడాల చంద్రశేఖరరావు, ప్రధాన కార్యదర్శిగా పి.నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులుగా పి.ప్రకాశరావు, ఉపాధ్యక్షులుగా టి.పద్మ, పి.వాసుదేవరావు, కోశాధికారిగా కె.శ్రీనివాసరావు బెహరా, సబ్‌కమిటీ కన్వీనర్‌గా కె.శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్సీ

కొత్తవలస : కొత్తవలస పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. బలిఘట్టం సచివాలయాన్ని పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి బాబీ, నక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని సోంపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనంలో నాణ్యత తగ్గితే తనకు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.

రెల్లరాల్చు పురుగుతో నేలరాలిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రాకోటి రాములు, రైతులు

దళారుల దోపిడీ నుంచి
ధాన్యం రైతులను కాపాడాలి

ప్రజాశక్తి- మెంటాడ

దళారుల దోపిడీ నుంచి ధాన్యం రైతులను కాపాడాలని, నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మెంటాడ, ఆగూరు, పిట్టాడ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. రైతులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. రెల్ల రాల్చు పురుగు వల్ల పంట పొలాల్లో నేలరాలిన ధాన్యం ఎన్నులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ బస్తాకు 6 నుంచి 8 కిలోల వరకు అదనంగా తూకం వేసి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. గోనె సంచి పేరుతో అదనంగా కిలో ధాన్యం తీసుకుంటున్నారని చెప్పారు. దీనికితోడు రెల్ల రాల్చు పురుగు వల్ల ధాన్యం గింజలు నేలపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేర నియంత్రణకు సిసి కెమెరాలు

ప్రజాశక్తి-నెల్లిమర్ల

నగర పంచాయతీలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ బి.గణేష్ తెలిపారు. గురువారం స్థానిక రామతీర్థం జంక్షన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ, ప్రతి గ్రామంలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు, పెద్దలు ముందుకొచ్చి సహకరించాలని కోరారు. కమిషనర్ సహకారంతో త్వరలో దీపాలు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

టిడిపిలోకి ఆకులపేట సర్పంచ్

ప్రజాశక్తి-డెంకాడ

టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిమిడి నాగార్జున

మండలంలోని ఆకులపేట సర్పంచ్ సువ్వాల రమేష్ ఆధ్వర్యాన వార్డు సభ్యులు, సుమారు 50 కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు.. పార్టీ కండువాలు కప్పి, టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసిపి ప్రజల్లో నమ్మకం పోయిందన్నారు. రోజురోజుకూ టిడిపిలో చేరికలు పెరుగుతుండటమే అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అనంతనాయుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రాజశేఖర్, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు పతివాడ అప్పలనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, మండల అధ్యక్షులు పల్లె భాస్కరరావు, కలిదిండి పాణిరాజు, పతివాడ శివరామ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.

అర్బన్ రీ సర్వే ప్రక్రియ వేగవంతం : కమిషనర్

విజయనగరం టౌన్ : నగర పరిధిలో చేపడుతున్న అర్బన్ రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని సిబ్బందికి అడ్మిన్ కార్యదర్శులకు కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. గురువారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్బన్ రీసర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అడ్మిన్, ప్రణాళిక కార్యదర్శులు, సిబ్బంది సమన్వయంతో రీసర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఇంటికి అసెస్మెంట్ ఉందో లేదో సులభతరంగా తెలుసుకునేందుకు స్టిక్కర్లు అతికించే ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభించాలని తెలిపారు. సమావేశంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు, సర్వేయర్ సింహాచలం, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-గజపతినగరం

మద్యం షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు అన్నారు. గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది పనితీరుపై సమీక్షించి, తగు సూచనలు చేశారు. దావాలపేటలోని ఎంఎస్ ఫ్రెండ్స్ మద్యం షాపును తనిఖీ చేశారు. ఎంఆర్‌పికే మద్యం విక్రయించాలని, అధిక ధరలకు, బెల్ట్‌షాపులకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వైన్‌షాప్ సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ జె.జనార్దన్‌రావు, ఎస్‌ఐ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో దొంగ అరెస్టు

ప్రజాశక్తి-వేపాడ

కృష్ణనాయుడుపేటలో ఈ నెల 24న హేమంత్ కుమార్ ఇంట్లో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ బి.దేవి తెలిపారు. గురువారం దొంగను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

హేమశ్రీని అభినందిస్తున్న ప్రిన్సిపల్ విజయ, తదితరులు

సత్తాచాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థి

వేపాడ : బక్కునాయుడుపేట వద్దనున్న ఆదర్శ పాఠశాల ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి సింగంపల్లి హేమశ్రీ రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో మెరిసింది. ఇటీవల బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయనగరం జిల్లా నుంచి పాల్గొని, ద్వితీయ స్థానం సాధించింది. డిసెంబర్ 17న పూణేలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నేపథ్యంలో హేమశ్రీని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.విజయ, ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాల సందర్శన

వేపాడ : మండలంలోని డబ్బిరాజుపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ జగదీశ్వరరావు గురువారం సందర్శించారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలి

ప్రజాశక్తి-రామభద్రపురం

సచివాలయ ఉద్యోగులు విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఒ రత్నం ఆదేశించారు. గురువారం మండలంలోని పాతరేగ, కొత్తరేగలో ఆమె పర్యటించారు. రికార్డులు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది హాజరు, వారికి కేటాయించిన విధుల పురోగతిపై తనిఖీలు చేశారు. ఆయా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశీలించారు. వంటకాలు రుచి చూసి సంతృప్తి చెందారు. కొత్తరేగలో వైద్య శిబిరాన్ని సందర్శించారు. దుప్పలపూడి, కొత్తరేగలో పల్లెపండగ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చిట్టూరి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

79 మద్యం సీసాలు సీజ్

ప్రజాశక్తి-నెల్లిమర్ల

మండలంలోని తంగుడుబిల్లిలో బెల్ట్‌షాపుపై గురువారం పోలీసులు దాడులు చేపట్టారు. 79 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గణేష్ తెలిపారు. బెల్టుషాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM SPECIAL JUDGE, S.C & S.T. (POA)CASES AT VIZIANAGARAM.
E.P.No.38/2018 in O.S.No.21/2010

Between:-
Sri Allu Dali Babu. ......Plaintiff.
And:-
Sri. Bali Krishna etc., ...Defendants.

NOTICE TO THE RESPONDENTS/DEFENDANTS No.39

R 39. Smt. Korada Parvathi, W/o late Korada Venkata Ramana, Hindu, aged about 58 years, R/o at Geddapeta Village, Bondapalli Mandal, Vizianagaram District.

Please take notice that the above matter stands posted to 16.12.2024 for the appearance of the 39th respondent/ defendant before the Honourable IV Additional District Judge Cum S.C. & S.T., Judge Court at Vizianagaram by 10.30 a.m. If you fail to appear before the said Honourable court by **10.30 a.m., on 16.12.2024** in person or through an advocate, the above matter will be decided in your absence and ex-parte.

Ch.DAMODAR RAMA MOHANA RAO (Damu)
Advocate for the Petitioner/plaintiff.
VIZIANAGARAM, PH:9393328926

మహారాజశ్రీ విజయనగరం సీనియరు సివిలు జడ్జివారి కోర్టులో
EP 12/2016, OS 47/2004

Between :
Shaik Akbar Hussain ......DHR
And :
V. Suseeladevi and others ......JDRs
JDR No-5
Vemulakonda Prakash, S/o Late Kedarnadh, Kodugantivari Street, Vizianagaram.

పై నెంబరు అమలులో మీకు అనేకసార్లు పై కోర్టు నుండి మీకు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై నెంబరు అమలు మీకు నోటీసు నిమిత్తం తే 10-12-2024దీకి వాయిదా వేసిరి. పై నెంబరు అమలులో మీకు ఎట్టి ఆక్షేపణలున్న ఎడల **తే 10-12-2024దీన ఉదయం 10-30 గంIIలకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో సదరు అమలు మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J.Bheemasena Rao
Advocate for Plaintiff
Vizianagaram,
Cell: 9441053628

మహారాజశ్రీ విజయనగరం ప్రధాన జూనియరు సివిలు జడ్జివారి కోర్టులో
O.S. 545/2022

Between :
Pydisetty Sridevi ....Plaintiff
And :
Sudhagani Anant Ram .....Defendant
Notice to
Sudhagani Anant Ram S/o Late SV Sarveswara Rao, opp to Simhachalam Meda, Beside Andhra Children Hospital, Lank Street, Vizianagaram.

పై నెంబరు దావాలో వాది మీకు పై కోర్టువారి నుండి అనేకసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై నెంబరు దావా మీకు నోటీసు నిమిత్తం తే 5-12-2024దీకి వాయిదా వేసిరి. పై దావాలో మీకు ఎట్టి ఆక్షేపణలున్న ఎడల **తే 5-12-2024దీన ఉదయం 10-30 గంIIలకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J.Bheemasena Rao
Advocate for Plaintiff
Vizianagaram,
Cell: 9441053628

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
S.O.P: 09/2024

Between:
1) Darisipudi Lakshmikantham, W/o Late Subrahmanyam, Housewife, aged about 70 years, Dr. No. 125/126, 100 feet ring road, Backside of Varun Maruthi, Srinivasa nagar-2, Vizlanagaram.
2) Darisipudi Veerraju Raj Kumar, S/o Late Subrahmanyam, aged 52 years, rest ditto.
3) Darisipudi Venkata Rajani Kumar, S/o Late Subrahmanyam, aged 50 years, rest ditto
4) Kotha Sujatha, W/o Kotha Vinod Krishna, D/o Late Subrahmanyam, aged 46 years, resident of D.No. 6-1-20, Vajjulavari street, ICICI Bank, Peddapuram, E.G. district.
5) Darisipudi Ramesh Kumar, S/o Late Subrahmanyam, aged 44 years, residing at D.No. 121-B, Block, Opera, SLS Symphony, 2nd cross, Bhuvaneshwari nagar, Kempapura, Bangalore Bangalore North, Bangalore, Karnataka state. .....Petitioner
And:
Nill ......Respondents

NOTICE

The above petitioners filed SOP in 9/2024 in the above Court for granting succussion certificate as they are the only Class-I legal hires of the deceased Darisipudi Subramanyam and the same was posted to 05-12-2024. If any body have any objection in the above matter they shall appear before this Honourable Court, filed their objection if ant on **05-12-2024 at 10: 30 AM.** Else the matter will be decided in your absence as available records before the Hon'ble court.

By court order
P.A. Vardhan
Advocate for the Petitioners
Cell No: 9440011823